TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 89 బుధవారం, ఏప్రిల్ 15, 2026 , పేజీలు - 4 వెల: 1/-




# నియోజకవర్గాల పునర్విభజన

## విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

- దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి( పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూవమర్శించారు. ఓర్వలేకపోతున్నారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. తప్పులు సరిదిద్దుతూ పాలన..పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ(+టాణ్యా) ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

కేటీఆర్ నీ చెల్లి అడిగే ప్రశ్నలకు

# సమాధానం చెప్పు



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్14 :** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుక ఎన్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలు కూడికలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో మీ చెల్లే చెబుతుందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల ం కార్యక్రమం (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహా రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు

# కుట్రలు చేస్తున్నాయి



ఖమ్మం జిల్లా, ఏప్రిల్14: దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ. 22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ. 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల

## పునర్విభజన



దేశంలో లోక్‌సభ, శాసనసభ సీట్ల పెంపు, సరిహద్దుల మార్పులు, మహిళా రిజర్వేషన్ల అమలు కోసం కీలకమైన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరగనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ ప్రక్రియను కేంద్రం చేపడుతుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటయ్యే కమిషన్?లో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఎన్నికల కమిషనర్ ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు. ఆయా రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు కూడా ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పునర్విభజన ప్రక్రియకు సహకరించేందుకు ప్రతి రాష్ట్రం నుంచి ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ్యులు అసోసియేట్ సభ్యులుగా ఉంటారు. వారికి ఎటువంటి ఓటుహక్కు కానీ నిర్ణయాధికారం కానీ ఉండదు.

## కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కేసీఆర్‌కు తాకట్టు పెట్టారు



**హైదరాబాద్, ఏప్రిల్14 :** మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఎప్పుడూ తక్కువ చేసి చూడలేదని తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. ఆయన మర్యాదను తగ్గించేలా ఎప్పుడూ తాము మాట్లాడలేదని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించలేదని తెలిపా రు. 2023 ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం అంతా కష్టపడ్డామని చెప్పుకొచ్చారు. జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో రేవంత్ రెడ్డి (మంగళవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు నందయ్య, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. జీవన్ రెడ్డి లాంటి వారు పార్టీ వీడినా, తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని ముఖ్య నాయకులు స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామని నేతలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కలసికట్టుగా పనిచేస్తామని సీఎం రేవంత్ రెడ్డికు నేతలు వివరించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించామని అన్నారు. నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరితే పార్టీ టికెట్ ఇచ్చిందని ప్రస్తావించారు. దురదృష్టవశాత్తు జీవన్ రెడ్డి ఓడిపోయారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి సూచించిన వారికే టికెట్లు ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చినా జీవన్ రెడ్డి వినలేదని అన్నారు. మొండిపట్టుతో జీవన్ రెడ్డి పార్టీ వీడారని తెలిపారు. 40 ఏళ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి దుర్మార్గుడైన కేసీఆర్‌తో జతకట్టారని అన్నారు. జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం బాధాకరమని చెప్పుకొచ్చారు.

## రేవంత్ వ్యాఖ్యలు అంబేద్కర్

# ఆశయాలకు వ్యతిరేకం



**ఢిల్లీ, ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. (మంగళవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. వారు ఎక్కడి నుంచి పోటీ చేశారు..? బీజేపీ నేత లక్ష్మణ్ వలస పోయారని సీఎం అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడా లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది సీఎం చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు.

## అంబేద్కర్ కొందరి వాడు కాదు..

# అందరి వాడు



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్‌కు గౌరవం ఇవ్వలేదు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటుంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు.

## క్వాంటం టెక్నాలజీలో ఏపీ

# చారిత్రాత్మక అడుగు



**అమరావతి, ఏప్రిల్14 :** ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాంటం నూతన అధ్యాయం ఏపీలో ఆవిష్కృతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారత్‌లో తొలి క్వాంటం రెఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు (మంగళవారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ సహా వేర్వేరు క్వాంటం కంపెనీల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్‌లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రెఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని అభివర్ణించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకున్నదని చెప్పుకొచ్చారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్‌లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఉపయోగపడేలా క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉండనున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అంబేద్కర్ జయంతి వైభవం:

**- బీజేపీ బాన్సువాడ శాఖ సత్కారం**



**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ ప్రతినిధి.**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండల గంగారెడ్డి మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అమలు వల్ల ఈరోజు పేదలు, మధ్యతరగతి ప్రజలకు న్యాయం లభిస్తోంది. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అవలంబించాలి. యువత అంబేద్కర్‌కు ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిదుర సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, నాయకులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, చీకట్ల రాజు, కొండని గంగారం, చంద్రశేఖర్ గౌడ్, శంకర్, లక్ష్మి, మమత, భూమేష్, సాయి రెడ్డి, వెంకట్ తదితరులు, స్థానిక ప్రజలు మంచి సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ .మహనీయుడు. ముదాం లింగం సామాజిక కార్యకర్త



**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి. కరుణాకర్.**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పోరాట సూత్రధారుడైన మహాపురుషుడికి నా హృదయపూర్వక ఘన నివాళులు అర్పిస్తున్నాను.
ఈ పవిత్ర దినాన్ని మనమంతా గొప్ప ఉత్సవంగా జరుపుదాం.
అంబేద్కర్ గారు భారతదేశ తొలి న్యాయమూర్తి, స్వాతంత్ర్య సమరయోధుడు. చిన్నప్పటి నుండే వివక్షలు ఎదుర్కొని, లండన్, అమెరికాలో ఉన్నత విద్యావంతుడై, దేశానికి తిరిగి వచ్చి అణగారిన వర్గాల హక్కుల కోసం అసాధారణ పోరాటం చేశారు. పాయా సత్యాగ్రహం, పూణా అగ్రిమెంట్ వంటి చారిత్రక చర్యలతో సామాజిక మార్పును తీర్చిదిద్దారు. ఆయన త్యాగాలు---సొంత జీవితాన్ని మిగిలినవారి ఉద్ధరణకు అర్పించి, లక్షలాది మందికి ఆశలు నింపారు.
భారత రాజ్యాంగాన్ని రూపొందించి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి మూలసూత్రాలను ఇచ్చిన మహానుభావుడు . రిజర్వేషన్లు, మహిళల హక్కులు, కార్మికుల సంరక్షణ---ఇవన్నీ ఆయన పోరాట ఫలితాలే . ఈ రోజు మనం ఆయన ఆదర్శాలను అనుసరించి, కుల, వర్గ వివక్షలు తొలగించి, ఏకత్వ సమాజాన్ని నిర్మిద్దాం,
జై భీమ్! జై భారత్!

# పోస్ట్ ఆఫీస్ పై దొంగల దాడి.

**- బాన్సువాడలో కలకలం రేపిన ఘటన.**



**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ ప్రతినిధి.** బాన్సువాడ పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఆ సమయంలో విధిలో ఉన్న వాచ్మెన్ సాయిలు దొంగలను అడ్డుకునే ప్రయత్నం చేయగా వారు కర్రలతో అతనిపై దాడి చేశారు. ఈ దాడిలో సాయిలు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే రక్తస్రావంతో కుప్ప కూలిపోయాడు. అనంతరం దొంగలు అక్కడి నుంచి ఫరారయ్యారు. అలజడిని గమనించిన స్థానికులు వెంటనే పోస్ట్ ఆఫీస్ కు చేరుకున్నా అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సాయన్న ను వెంటనే బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతనికి ప్రాథమిక చికిత్స చేసి తలకు కుట్లు వేశారు పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు రాత్రి వేళలో పోలీసుల పహారా పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ..

**- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ ....**



**కామారెడ్డి నేటి ప్రభాత దర్శినిప్రతినిధి. కరుణాకర్**
అంబేద్కర్ అందరివాడుప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినమును పురస్కరించుకొని మంగళవారము జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణచారి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి దిక్సూచి అనే అన్నారు . మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి కేవలము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో, ఈ వర్గానికో, ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు. కొన్ని శక్తులు ఈయన పేరును చెరిపివేయాలని చూస్తున్నారు కానీ ఈయన పేరును ఎవరు కూడా చెరిపి వేయలేరని ఈయన చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి ,జిల్లా మాజీ అధ్యక్షుడు బోక్కల వేణు, రాజు రావు, రాజేష్, కాషా గౌడ్, చాట్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం -- కలెక్టర్ పిలుపు

**- ఘనంగా డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**నేటి ప్రభత దర్శిని ప్రతినిధి జనగామ**
మంగళవారం, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరాం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు కూడా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

# బాన్సువాడలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు: పోచారం శ్రీనివాసరెడ్డి ఘనంగా నివాళులు.

**నేటి ప్రభాతదర్శిని బాన్స్వాడ ప్రతినిధి.** భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు బాన్సువాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. బస్టాండు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. బాన్సువాడ డీఎస్పీ, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు కూడా హాజరై అంబేద్కర్ స్మరించుకున్నారు. సందర్భంగా పోచారం మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ సేవలను గుర్తు చేశారు. కోట్లాది జనాభాతో, విభిన్న జాతులు, మతాలు, సంస్కృతులతో కూడిన భారతదేశంలో నేడు పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగుతూ, అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటే అది రాజ్యాంగ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ భారత నిర్మాణానికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ డి.ఎస్.పి పట్టణ ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘ నాయకులు ల పాల్గొన్నారు



# అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి

**బస్వాయిపల్లి సర్పంచ్ ఖాజా**
**నేటి ప్రభాత దర్శిని, బాన్సువాడ:**
ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని బస్వాయిపల్లి గ్రామ సర్పంచ్ ఖాజా పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బస్వాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖా, ఉప సర్పంచ్ పుష్పలత, కార్యదర్శి సాయిలు, మాజీ సర్పంచ్ రేహాన్ మహియుద్దీన్, వార్డు సభ్యులు చంద్వు ,అంబేద్కర్ సంఘం నాయకులు గంగారం, బాబయ్య, సాయిలు, బాలరాజ్ , బండారి సాయిలు, విజయ్, కిష్టా గౌడ్ యువకులు ప్రజలు పాల్గొన్నారు



# గ్యాస్ సిలిండర్ పై ఎక్స్ పైరీ డేట్.. ఇలా ఈజీగా చెక్ చేసుకోండి లేదంటే..



**ఢిల్లీ :** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. భారత్ లోనూ గ్యాస్ సంక్షోభం నెలకొంది. గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే తీవ్రమైన గ్యాస్ కొరత కారణంగా చాలామంది వాడకుండా ఎప్పుడో బుక్ చేసుకున్న సిలిండర్స్ ను ఇప్పుడు బయటకు తీసి వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల చాలా ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లు పేలిన ఘటనలు నమోదవు తున్నా యి. అలాగే గ్యాస్ సిలిండర్ వద్ద మంటలు రావడం, గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కావ డం జరుగుతున్నాయి. మరి ఇలాంటి సమయంలో అధికారులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.ప్రతి గ్యాస్ సిలిండర్ కు కూడా ఓ ఎక్స్ పైరీ డేట్ ఉంటుందని సంబంధిత అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఆ ఎక్స్ పైరీ డేట్ సిలిండర్ మీద ముద్రించి ఉంటుందని పేర్కొన్నారు. ఉదాహరణ కు మీ గ్యాస్ సిలిండర్ పై దీ 22 అని ఉంది అనుకోండి. అంటే ఆ గ్యాస్ సిలిండర్ 2022 సంవత్సరంలోనే ఎక్స్ పైరీ అయిపోతుందని చెబుతున్నారు. అయితే ఇప్పుడు దేశ వ్యాప్తంగా గ్యాస్ కొరత కారణంగా ఇలాంటి ఎక్స్ పైరీ అయిన సిలిండర్లు బయటకు వస్తున్నట్లు తెలిపారు.గ్యాస్ సిలిండర్లపై ఎక్స్ పైరీ సంవత్సరంతో పాటు తేదీ కూడా ఉంటుంది. అయితే ఆ తేదీ నెంబర్స్ తో కాకుండా ఆల్ఫాబెట్ లోని లెటర్స్ తో ఉంటుంది. ఉదాహరణకు ఒక గ్యాస్ సిలిండర్ పై ూ29 అని ఉంది అనుకుందాం.. అంటే ఆ గ్యాస్ సిలిండర్ 2029 లో ఎక్స్ పైరీ అవుతుందని అర్థం. అలాగే అక్కడ ూ అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చి అంటే జనవరి నుంచి మార్చి వరకు ఎక్స్ పైరీ అవుతుందని సమాచారం.

# సీఎం పదవికి నితీష్ రాజీనామా మంత్రి మండలి రద్దు: ఫేర్ వెల్ స్పీచ్ లో హైడ్రామా



**బీహార్ :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి పదవికి గుడ్ బై చెప్పా రు. కొద్దిసేపటి కిందటే తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అత హస్నైన్ కు తన రాజీనామా పత్రాన్ని అం దజేశారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పుతిప్పాయి. బీహార్ రాజకీయాల నుండి ఆయన పూర్తిగా వైదొ లగినట్టయింది. మిత్రపక్షం భారతీయ జనతా పార్టీ ఇచ్చిన ఆదేశాలు, తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా తాజా పరిణామం చోటు చేసు కుంది.ఇది- రాష్ట్రీయ జనతాదళ్ (యు నైటెడ్)లో చర్చనీయాంశమైంది. ఆయన ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. పార్లమెంటరీ నిబంధనల ప్రకారం రాజ్యసభ సభ్యత్వాన్ని స్వీకరించిన తర్వాత ఎమ్మెల్సీ పదవిని వదులుకోవడం తప్పనిసరి. దీంతో ఆయన రాజీనామా చేయక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 10వ తేదీన ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే.రాజీనామాకు ముందు నితీష్ కుమార్ తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించారు. మంత్రి మండలిని రద్దు చేయాలనే తన నిర్ణయాన్ని సహచరులకు వివరించారు. ఇది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన సుమారు ఆరు నిమిషాల పాటు మం త్రిమండలిని ఉద్దేశించి మాట్లాడారు. 2005 నుండి తన నాయకత్వంలో అమలు చేసిన పథకాలు, సాధించిన పనులను ప్రస్తావించారు.

2005లో అధికారంలోకి వచ్చానని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి శక్తి మేరకు పని చేశానని నితీష్ కుమార్ భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. తన రాష్ట్ర రాజకీయాల నుంచి వైదొలగినప్పటికీ.. మనసు ఎప్పుడూ ఇక్కడే ఉంటుందని పేర్కొన్నారు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త, ప్రతి సామాన్యుడికీ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి తన మార్గదర్శకత్వం ఉంటుందని నితీష్ కుమార్ స్పష్టం చేశారు.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజీనామా ప్రక్రియ మధ్యాహ్నం సాగింది. అంతకు ముందు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి.. నితీష్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిశారు. అక్కడి నుంచి లోక్ భవన్ కు బయలుదేరి వెళ్లారు. ఈ మధ్యాహ్నం 3:15 నిమిషాలకు నితీష్ కుమార్ రాజీనామా సమర్పిస్తారని రాజ్ భవన్ కు ముందుగానే తెలియజేశారు. దీనికి అనుగుణంగా గవర్నర్‌కు తన రాజీనామా లేఖను సమర్పించారు.

# సర్వేల షాక్ తో విజయ్ బిగ్ టర్న్.. తుది దశలో తాజా ప్లాన్..



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల రణరంగంలో అమీతుమీ తేల్చుకోవాలని బరిలోకి దిగిన టీవీకే పార్టీ అధినేత విజయ్ ఏదీ కలిసి రావడం లేదు. ముఖ్యంగా భారీ అంచనాలు పెట్టుకున్న యువత పూర్తి స్థాయిలో తనవైపుకు మళ్లడం లేదని తాజా సర్వేలు తేల్చాయి. మిగతా వర్గా లను ఆకట్టుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలించడం లేదు. దీంతో తాజాగా మరోసారి విజయ్ కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకూ డీఎంకే-అన్నాడీఎంకే కూటములకు గట్టి పోటీనివ్వడం ద్వారా తమిళనాడు రాజకీయాల్లో ప్రత్యా మ్నా యశక్తిగా అవతరించాలని భావించిన విజయ్ ..తాజా సర్వేలతో ఇప్పుడు రూటు మార్చారు. ఇప్పటవరకూ డీఎంకే, అన్నాడీఎంకే అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలను టార్గెట్ చేసిన విజయ్.. తాజా సర్వేల తర్వాత ఇప్పుడు జా తీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పోటీ చేస్తున్న సీట్లపై ఫోకస్ పెట్టారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ కంటే స్థానిక పార్టీ అయిన టీవీకే అభ్యర్థికే ఓటు వేస్తే ప్రయోజనం ఉంట ుందనే అంశాన్ని జనంలోకి తీసుకెళ్లేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మొదటి దశలో విజయ్ నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పెరంబూరు, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు.

తర్వాత తిరుప్పూర్, ధర్మపురి జిల్లాల్లో ప్రచారం, రోడ్ షోలకు అనుమతులు పొందారు. ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్, బీజేపీ, పీఎంకే వంటి పార్టీలకు గణనీయమైన పట్టు ఉంది. విజయ్ ఎంట్రీ వల్ల కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయ పార్టీలు పోటీచేసే స్థానాల్లో ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదేవిధంగా యువ ఓటర్లను, 'మార్పు' కోరుకునే వర్గాలను విజయ్ ప్రత్యేకంగా లక్ష్యంగా చేసు కుంటున్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి ప్రధాన ద్రావిడ పార్టీలకు బలమైన స్థానాలను కాకుండా, కుల ఆధారిత, జాతీయ పార్టీలు పోటీచేసే నియోజకవర్గాలపైనే విజయ్ ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. విజయ్ ప్రచార ప్రణాళిక కేవలం యాదృచ్ఛికం భావిస్తున్నారు.

# నోయిడా అల్లర్ల వెనుక పాకిస్తాన్..



**ఢిల్లీ :** నోయిడాలో గత నాలుగు రోజులుగా పలు ఫ్యాక్టరీలకు సంబంధించిన కార్మికులు తమ వేతనాలపై పోరాటం చేస్తున్నారు. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే అక్కడ రోడ్లన్నీ నిరసనకారులతో నిండిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ అయిన సంగతి తెలిసిందే. కిలోమీటర్ల మేరా వాహనాలు నిలిచిపోయాయి. క్రమంగా ఇవి అల్లర్లుగా మారాయి. చాలా వాహనాలను నిరసనకారులు తగలబెట్టారు. రాళ్లు రువ్వారు. తమ న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యాలు ప్రభు త్వాలు స్పందించాలని నినదించారు. ఇదంతా ఇలా ఉంటే.. ఈ నిరసనల వెనుక ఓ భారీ కుట్ర ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. అందులోను పాకిస్తాన్ హస్తముందనే వార్తలు వస్తున్నాయి. ఇంతకీ ఏం జరిగింది.. పాక్ కుట్ర ఇందులో ఉందా..? నోయిడా అల్లర్ల వెనుక పాకిస్తాన్ నోయిడాలో కార్మికులు చేపట్టిన ధర్నా హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. వేతనాల్లో పెంపు, పని చేసే వాతావరణం మెరుగు పర్చడం, సంస్కరణల తీసుకురావాలని డిమాండ్ చేస్తూ పలు ఫ్యాక్టరీలకు సంబంధించిన కార్మికులు రోడ్డెక్కారు. ఇది కాస్త హింసకు దారితీయడంతో ప్రభుత్వం విచారణ చేస్తోంది. దీని వెనుక పాక్ హస్తం ఉందని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా వాదిస్తోంది. ఉత్తర్ ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ దీనిపై స్పందించారు.కొద్ది రోజుల క్రితం నోయిడా, మీరట్‌ల ప్రాంతం నుంచి నలుగురు అనుమానితులను అరెస్టు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నలుగురికి పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నట్లు తమ విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అస్థిరత, అల్లర్లు చెలరేగేలా ముందస్తు ప్రణాళికలో భాగంగానే ఇదంత జరిగిందని చెప్పేందుకు ఈ నలుగురు అరెస్టుతో తేటతెల్లం అవుతోందని అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకే..

ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వంకు చెడ్డ పేరు తీసుకొచ్చేందుకు పలు అసాంఘిక శక్తులు నిత్యం ప్రయత్నిస్తున్నాయని మంత్రి రాజ్‌భర్ చెప్పుకొచ్చారు.

# బీజేపీ అంతర్గత సర్వేలో షాకింగ్- ఎన్ని సీట్లో తెలుసా



**బెంగాల్ :** పశ్చిమ బెంగాల్లో వరుసగా మూడుసార్లు గెలిచి, నాలుగో గెలుపు కోసం ఉవ్విళ్లూరుతున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అడ్డుకట్ట వేసేందుకు బీజేపీ ఈసారి చేయని ప్రయత్నం లేదు. రాష్ట్రంలో బీజేపీ నేతలతో నిత్యం టచ్ లో ఉంటూ ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా దిశానిర్దేశం చేస్తూనే ఉన్నా రు. మమతా బెనర్జీ నాలుగోసారి సీఎం కాకు ండా ఏం చేయాలో అన్నీ చేస్తున్న బీజేపీ తా జాగా రాష్ట్రంలో ఈసారి గెలిచే సీట్లపై పార్టీలో అంతర్గతంగా సర్వే చేయించింది.బెంగాల్ ఎన్నికలకు బీజేపీ ముఖ్య వ్యూహకర్తగా ఉన్న అమిత్ షా చేయించిన తాజా సర్వేలో 294 మంది సభ్యులున్న అసెంబ్లీలో తమ పార్టీ 100 సీట్ల మార్కును దాటుతుందని తేలింది. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులను పూర్తిస్థాయి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని అమిత్ షా ఆదేశించారు. చివరి దశలో ప్రచారం మరింత ముమ్మరం చేస్తే రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించగలదని షా నమ్ముతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఒకవేళ సీట్లు తక్కువగా వచ్చినా, తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యాన్ని గణనీయంగా తగ్గించి, దానిని స్వల్ప మెజారిటీకే పరిమితం చేసి, భవిష్యత్ రాజకీయ ఎత్తుగడలకు ఆస్కారం కల్పించుకోవాలని బీజేపీ భావిస్తోంది.తాజా అంతర్గత సర్వేల ప్రకారం బీజేపీ 115 నుంచి 125 సీట్ల మధ్య గెలు చుకోగలదని తెలుస్తోంది. ప్రచారం ప్రారం భంలో అంచనాలు 100 సీట్ల వద్ద ఉండగా, పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ నాయకుడు తెలిపారు.

# బీహార్ సీఎంగా లాలూకు నమ్మినబంటు: నాడు రబ్రీదేవి కేబినెట్ లో మంత్రి



**బీహార్ :** బీహార్ రాజకీయాల్లో కీలక మలుపు చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. బీజేపీ ఇప్పుడు బీహార్‌లో తన సొంత ముఖ్యమంత్రిని నియమించింది. బీహార్ రాజకీయ చరిత్రలో తొలిసారిగా బీజేపీకి చెందిన సారథి సీఎం పీఠాన్ని అధిరోహించబోతున్నారు. సామ్రాట్ చౌదరి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. కొద్దిసే పటి కిందటే బీజేఎల్పీ ఆయనను తమ నేతగా ఎన్నుకుంది. రేపు ప్రమాణ స్వీకారం చేయ నున్నారు.90వ దశకంలో..సామ్రాట్ చౌదరి రాజకీయ ప్రస్థానం 90వ దశకంలో మొద లైంది. ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేపథ్యం నుంచో, బీజేపీ నుంచో రాజకీయ రంగ ప్రవేశం చేయలేదు. తన తండ్రి, దిగ్గజ రాజకీయ నాయకుడు శకుని చౌదరి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ నుండి సమతా పార్టీ, ఆ తరువాత ఆర్‌జేడీ వరకు వివిధ పార్టీలలో పనిచేసిన శకుని, బీహార్ రాజకీయాల్లో ఓబీసీ నేతగా పేరు తెచ్చుకున్నారు.రబ్రీ దేవి ప్రభుత్వంలో..ఆయన తండ్రి శకుని చౌదరి సమతా పార్టీని వీడి లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యంలోని ఆర్‌జేడీలో చేరడంతో, సామ్రాట్ చౌదరి రాజకీయ జీవితం మలుపు తిరిగింది. దీనికి ప్రతిఫలంగా ఆయనకు ఎమ్మెల్సీ పదవి, ఆపై మంత్రి పదవి లభిం చాయి. 1999లో రబ్రీ దేవి ప్రభుత్వంలో కేవ లం 19 ఏళ్ల వయసుకే మంత్రి అయ్యి, రాష్ట్ర ంలో అత్యంత పిన్న వయస్కుడైన మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు. వయస్సు వివాదం కారణంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.మాంఝీ ప్రభుత్వంలో. .అనంతరం సామ్రాట్ చౌదరి జనతాదళ్ (యునైటెడ్)లో చేరారు. 2014లో నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, జీతన్‌రామ్ మాంఝీకి పగ్గాలు అప్పగించినప్పుడు, సామ్రాట్ చౌదరికి మాంఝీ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా చోటు లభించింది. నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఆయనకు మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. జేడీయూలో ఆశించిన రాజకీయ గుర్తింపు లభించకపోవడంతో సామ్రాట్ చౌదరికి నితీష్‌పై రాజకీయ వ్యతిరేకత పెరిగింది. చివరికి ఆయన జేడీయూకు వీడ్కోలు చెప్పారు. 2018లో బీజేపీలో..జేడీయూను వీడిన తర్వాత సామ్రాట్ చౌదరి 2018లో బీజేపీలో చేరారు. ఆయన వివిధ పార్టీలలో పనిచేసినప్పటికీ, నిజమైన రాజకీయ గుర్తింపు బీజేపీలోనే లభించాయి. ఎనిమిదేళ్ల వ్యవధిలో ఆయన పార్టీలో కీలక స్థానాలకు ఎదిగారు. 2019లో నిత్యానంద్ రాయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, సామ్రాట్ నియమించారు.

# కేంద్రానికి సీఎం స్టాలిన్ సీరియస్ వార్నింగ్




**తమిళనాడు:** నియోజకవర్గాల పునర్విభజన (డీలి మిటేషన్) అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాల ప్రయో జనాలను దెబ్బ తీస్తూ.. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయ అధికారం పెంచేలా కేంద్రం నిర్ణయం తీసుకుంటే, తమిళనాడు మొత్తం స్తంభించిపోయేలా భారీ నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు విడుదల చేసిన ఓ వీడియో సందేశంలో, పునర్విభజన వల్ల దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని ఎదిరించడానికి ప్రతి కుటుంబం రోడ్లపైకి వస్తుందని, తన నాయకత్వంలోనే ఈ పోరాటం జరుగుతుందని స్టాలిన్ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో రహస్య వ్యూహమా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఏప్రిల్ 16న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించడాన్ని స్టాలిన్ తప్పుబట్టారు. ఎన్నికల హడావుడిలో ఉన్నప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కోసం సవరణలను బలవంతంగా ఆమోదించుకోవాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ప్రక్రియను రహస్యంగా నిర్వహించడం వల్ల ప్రజల్లో భయాం దోళనలు పెరుగుతున్నాయని.. కేంద్రం ఇప్ప టివరకు దీనిపై ఎలాంటి స్పష్టమైన వివరణ ఇవ్వలేదని ఆయన విమర్శించారు.

డీఎంకే పూర్వ వైభవం చూస్తారు:తాను కేవలం ముఖ్యమంత్రిని మాత్రమే కాదని, ఓ శక్తివంతమైన రాజకీయ ఉద్యమమైన డీఎంకే నేతను అని స్టాలిన్ గుర్తు చేశారు. 1950, 60వ దశకాల్లో డీఎంకే సాగించిన చారిత్రాత్మక పోరాటాలను దేశం మరోసారి చూస్తుందని ఆయన హెచ్చరించారు. పదవులు, ఎన్నికల కంటే తమకు ఆత్మ గౌరవం, సిద్ధాంతాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. అన్నాదురై, కరు ణానిధిల నుంచి వారసత్వంగా వచ్చిన సిద్ధాంతాల ప్రకారం రాష్ట్రాల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతామని ఆయన ఉద్ఘాటిం చారు .కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సలహా మేరకు దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. దానికి ప్రతిఫలంగా ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించి మమ్మల్ని శిక్షిస్తారా? అని స్టాలిన్ ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రధాని మోదీ నుంచి స్పష్టమైన హామీ కోరినా సమాధానం రాలేదని, ఎంపీలకు ప్రధాని అపాయింట్‌మెంట్ కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తమిళనాడు నుండి కేంద్రానికి ఇస్తున్న చివరి హెచ్చరిక అని, రాష్ట్ర హక్కుల కోసం దేశం దృష్టిని ఆకర్షిస్తామని ఆయన ముగించారు.

# విజయ్‌ను భయపెట్టిన అభిమాని.. సైకిల్ ఆపి పరుగో పరుగు



**తమిళనాడు :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రముఖ నటుడు, టీవీకే అధినేత విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా పర్యటిస్తున్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు విజయ్ వినూత్న ప్రచార శైలిని ఎంచుకున్నారు. ఇందులో భాగంగా రో డ్లపై విజయ్ సైకిల్ తొక్కుతూ ప్రజలను పలకరిస్తున్నారు. అయితే తాజాగా కన్యాకుమారి ర్యాలీలో విజయ్ సైకిల్ తొక్కుకుంటూ వెళ్తుండగా ఓ అనూహ్య ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. భయాందోళనకు గురైన విజయ్‌వైరల్ అవుతున్న వీడియో ప్రకారం.. విజయ్ తన ప్రచార వాహనం ముందు ఉత్సాహంగా సైకిల్ తొక్కు తున్నారు. ఆయనను చూసేందుకు అభి మానులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమ ంలోనే ఓ అభిమాని విజయ్ సైకిల్ వెళ్తున్న దారిలో ఒక్కసారిగా పూలు చల్లాడు. ఆ హఠాత్ పరిణామానికి విజయ్ ఒక్కసారిగా కంగారుపడ్డారు. ఏదైనా దాడి జరుగుతుందేమో అన్న అనుమానంతో వెంటనే సైకిల్ ఆపేశారు. విజయ్ భయాన్ని గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆయన దగ్గరకు పరుగున వచ్చి.. విజయ్‌ను ఆయన సైకిల్‌ను అక్కడి నుంచి వెనక్కి తీసుకెళ్లిపోయారు.కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పించండిసోషల్ మీడియాలో నెటిజన్ల ట్రోలింగ్ఈ వీడియోపై సోషల్ మీడి యాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నెటిజన్లు విజయ్ భయాన్ని చూసి ఎగతాళి చేస్తున్నారు. "రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తికి ఇంత భయం ఉంటే ఎలా? పూలు చల్లితేనే బాంబు దాడి అనుకుని భయపడితే ప్రజలను ఎలా కాపాడతారు?" అంటూ విమర్శిస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది డీప్ ఫేక్ లేదా ఏఐ ద్వారా సృష్టించిన వీడియో అని కొట్టిపారేస్తున్నారు. సెక్యూరిటీ పరంగా అప్రమత్తంగా ఉండటం తప్పేమీ కాదని విజయ్ ఫ్యాన్స్ ఆయనను వెనకేసు కొస్తున్నారు.మరోవైపు విజయ్ ఈ ఎన్నికల్లో అత్యంత పక్కా ప్రణాళికతో బరిలోకి దిగుతున్నారు. ఆయన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అనే రెండు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్నారు. యువతను ఆకట్టుకునేందుకు విద్యా సహాయం కింద రూ.20 లక్షలు, నిరుద్యోగ భృతి కింద హామీలను ప్రకటించారు.

# మూడు పండుగలకు రెగ్యులర్ గా మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ ం రూ.2,000



**తమిళనాడు:** తమిళనాడు శాసనసభ ఎన్నికల కోసం భార తీయ జనతా పార్టీ తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. భారీ వరాలు ప్రకటించింది. ప్రత్యక్ష నగదు బదిలీలు, ఉచిత సంక్షేమ పథకాలను ఇబ్బడి ముబ్బడిగా పొందుపరిచింది. కుటుం బంలోని మహిళా పెద్దలకు నెలకు 2,000 రూ పాయల భత్యాన్ని, ప్రతి ఇంటికి రూ. 10,000 వన్ టైమ్ ఆర్థిక సాయాన్ని ఇస్తామని వెల్లడి ంచింది. ఖర్చుల భారం తగ్గించేందుకు పొం గల్, దీపావళి, తమిళ నూతన సంవత్సరం సం దర్భంగా సంవత్సరానికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందిస్తామని తెలిపింది.రైతుల కోసం 'ఉజవే తాయ్' పథకం కింద కేంద్ర పీఎం-కిసాన్ సాయానికి అదనంగా 3,000 రూపాయలు అందిస్తారు. దీనివల్ల మొత్తం వార్షిక సహాయం 9,000 రూపాయలు అవుతుంది. శాంతిభద్రతల కోసం జీరో ఎఫ్‌ఐఆర్ విధానాన్ని బీజేపీ అనుసరిస్తుంది. బాధితులు, సాక్షుల రక్షణ, మహిళలపై నేరాలకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ మేనిఫెస్టో హామీ ఇచ్చింది. మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో కూడిన తమిళనాడు డ్రగ్ నిర్మూలన విభా గాన్ని ప్రతిపాదించింది.సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన హామీలను కూడా ఇచ్చింది బీజేపీ. తిరుపు రంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే సంప్రదాయాన్ని తిరిగి ప్రారంభిస్తామని పేర్కొంది. ఈ సంప్రదాయన్ని భవిష్యత్ తరాలకు కొనసాగించడంతో పాటు దీన్ని పరిరక్షిస్తామని పార్టీ భరోసా ఇచ్చింది. సత్వర న్యాయాన్ని అందించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పొందుపరిచింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సులు, పాఠశాలలు, యూనివర్శిటీల్లో 100 శాతం బ్లైండ్-స్పాట్ లేని విధంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు.మహిళలు ఈ-స్కూటర్లను కొనుగోలు చేయడానికి 25,000 రూపాయల సబ్సిడీ ఇస్తారు. జీవితంలో మొదటిసారిగా ఇంటిని కొనుగోలు చేసే వారికి స్టాంప్ డ్యూటీలో మూడు శాతం రాయితీని అమలు చేస్తుంది బీజేపీ. స్వయం సహాయక బృందాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 50 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను కల్పిస్తామని పేర్కొంది. జల్లికట్టు ఎద్దుల పెంపకందారులకు ప్రతి నెలా 2,000 రూపాయల ఆర్థిక సాయం, జల్లికట్టు పోటీలలో పాల్గొనేవారు మరణిస్తే 10,00,000 రూపాయల పరిహారాన్ని బీజేపీ ప్రకటించింది.

# నంద్యాల జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం : పదెకరాల్లో మొక్కజొన్న దగ్ధం



**నంద్యాల జిల్లా, ఏప్రిల్14 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో విషాదం చోటు చేసుకుంది. కంబాలపల్లె గ్రామ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు పదెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది. చేతికి వచ్చిన పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.ప్రమాదం ఎలా జరిగిందంటే. .?స్థానికులు, అధికారుల సమా చారం ప్రకారం.. పొలంలో మొక్కజొన్న కోత పూర్తయిన తర్వాత కింద రాలిపోయిన కంకులను ఏరుకునేందుకు చంద్రకళ అనే మహి ళ ప్రయత్నించింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న చొప్పను తొలగించడానికి ఆమె నిప్పంటించింది. అయితే, గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న పొలాలకు వేగంగా విస్తరించాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న మరిన్ని పొలాలకు మంటలు వ్యాపించకుండా నివారించగలిగారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి..అప్పులు చేసి సాగు చేసిన పంట కాలిపోవడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు ఆం

# కసి, పట్టుదలతో ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించండి: మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్14 :** అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు.దేశ చరిత్రలోనే మొదటిసారి..విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు.పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చు: మంత్రి లోకేశ్మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.నిరంతర తోడ్పాటు..ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యా శాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం




నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు.సమగ్రశిక్ష - వినూత్న ముందడుగుసాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు

# మావిగన్ చర్చ వేళ సీఆర్డీఏ పరిధి పై కీలక నిర్ణయం

**అమరావతి:** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణాల వేగం పెంచింది. తాజాగా పార్లమెంట్ లో అమరావతికి చట్టబద్దత కల్పిస్తూ బిల్లును ఆమోదించారు. ఇక.. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ అమరావతి స్థానంలో మావిగన్ పేరుతో కొత్త ప్రతిపాదన చేసారు. రాజకీయంగా ఈ ప్రతి పాదన పైన పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇక.. ఈ సమయంలోనే సీఆర్డీఏ పరిధిలోని ప్రాంతాల పైన కీలక నిర్ణయం తీసుకున్నారు.

రాజధాని ప్రాంతాభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రాంతాల పైన కీలక నిర్ణయం తీసుకు న్నారు. ఈ ప్రాంతాన్ని మరింత సమర్ధవంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని




8 పరిపాలనా జోన్లుగా విభజించింది. మొత్తం 8,352.69 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతాన్ని భౌగోళిక పరిస్థితులు ఇంకా అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా వర్గీకరించారు. ఇందు లో భాగంగా రాజధాని అమరావతి నగరం - విజయవాడ నగరాలను సెంట్రల్ జోన్ పరిధి లోకి తీసుకువచ్చారు. సెంట్రల్ జోన్ : రాజధానికి గుండెకాయ వంటి ఈ జోన్‌లో ప్రధాన నగరాలు మరియు కీలక మండలాలు ఉన్నాయి. ఇందులో అమరావతి రాజధాని నగరం (217 చ.కి.మీ), విజయవాడ నగరం ఉంటాయి. వెస్ట్రన్ జోన్: రాజధానికి పశ్చిమ దిశలో ఉన్న కృష్ణా మరియు ఎన్.టీ.ఆర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. నార్తర్న్ జోన్: ఉత్తర దిశలో ఉన్న మైలవరం, నూజివీడు వంటి ప్రాంతాలను ఈ జోన్ కిందకు చేర్చారు.జోన్లు పరిధి.. భవిష్యత్ ప్రణాళిక

ఇక, నార్త్ ఈస్ట్ జోన్ : గన్నవరం ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు ఈ జోన్ పరిధిలోకి వస్తాయి. కాగా.. ఈస్ట్రన్ జోన్: కృష్ణా జిల్లాలోని ప్రధాన వ్యవసాయ మరియు వాణిజ్య ప్రాంతాలు ఇందులో చేర్చారు. సౌత్ వెస్ట్ జోన్ : పల్నాడు మరియు గుంటూరు జిల్లాలకు చెందిన కీలక ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. సదరన్ జోన్ : గుంటూరు నగరంతో సహా చుట్టుపక్కల ప్రాంతాలను ఈ జోన్‌గా పరిధిలో కి తీసుకొచ్చారు. సౌత్ ఈస్ట్ జోన్ : బాపట్ల మరియు గుంటూరు జిల్లాల పరిధిలోని డెల్టా ప్రాంతా లు ఇందులో ఉన్నాయి. కాగా.. సీఆర్డీఏ పరిధి 8,352.69 చదరపు కిలోమీటర్లు. అమరావతి నగరం 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ జోన్ల విభజన గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ విభజన ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం సులభతరం కావడమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పన మరియు పట్టణీకరణ చెబుతున్నారు.

# ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలపై బోర్డు తాజా నిర్ణయం, మార్కుల్లో ఈ సారి కొత్తగా

**అమరావతి:**ఏపీలో ఇంటర్ ఫలితాల ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే తెలంగాణలో ఫలితాలను ప్రకటించారు. దీంతో, ఏపీలో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థుల్లో ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటికే పరీక్షా పత్రాల మూల్యాంకనం పూర్తయింది. అనంతర ప్రక్రియ కూడా ఓ కొలిక్కి వచ్చింది. దీంతో ఫలితాలను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాసెస్ ఈనెల 16వ తేదీ నాటికి పూర్తి చేయనున్నారు. దీంతో.. ఫలితాల వెల్లడి ముహూర్తం పైన ప్రతిపాదనలు సిద్దం చేసారు.ఏపీలో ఇంటర్ ఫలితాల వెల్లడికి తేదీలు ఖరారు చేసారు. ఈ నెల 18 లేదా 19 తేదీల్లో ఫలితాల ను విడుదల చేసేందుకు ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. మూల్యాంకనం ఇప్పటికే పూర్తి కాగా, అనంతర



ప్రక్రియ కూడా ఓ కొలిక్కి వచ్చింది. దీంతో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ను ంచి ఇంటర్మీడియట్‌లో ప్రవేశపెట్టిన కొత్త విధా నం ప్రకారం 1359 మంది మొదటి సంవ త్సరం విద్యార్థులు 'అదనపు సబ్జెక్టు' ఆప్షన్‌ను ఎంపిక చేసుకున్నారు. ఈ సబ్జెక్టు

# సాయిరెడ్డి సలహాపై స్పందించిన టీడీపీ.. బహిరంగ లేఖ..

**అమరావతి:** బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాలతో అమరావతి పోలుస్తూ.. హడావిడి పడకుండా అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు, ప్రభుత్వ ఉద్యోగుల భవనాలు నిర్మించి వదిలేయాలంటూ విజయసాయిరెడ్డి చంద్రబాబుకు ఇచ్చిన సల హాపై టీడీపీ స్పందించింది. హైదరాబాద్ ఉదా హరణను చూపుతూ విజయసాయిరెడ్డి వాద నకు కౌంటర్ గా టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఓ లేఖ రాశారు. ఇందులో ఆయన పలు కీలక విషయాల్ని ప్రస్తావించారు.అ య్యా విజయసాయి రెడ్డి గారూ.. బెం గళూరు, హైదరాబాద్, చెన్నై



వంటి నగరాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందినవి అనేది నిజమే అంటూ అంగీకరించిన బుద్దా వెంకన్న...కానీ అవి పెద్ద నగరాలుగా మారడానికి ఒక దశలో ప్రభుత్వాలు దూరదృష్టితో పెద్ద స్థాయిలో పెట్టుబడులు పెట్టిన విషయం కూడా గుర్తించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధి ఒక ముఖ్యమైన ఉదాహరణ అన్నారు. 400 సం వత్సరాలుగా కేవలం చారిత్రక నగరంగా ఉన్న హైద్రాబాద్ 26 సంవత్సరాల క్రితం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు.ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, అది ఐటీ రంగాన్ని ఆకర్షించడానికి చేసిన వ్యూహాత్మక నిర్ణయం అన్నారు. అదే 400 సంవత్సరాలుగా అక్కడ

# నరసాపురం, తిరుపతి, చర్లపల్లి ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్..

**అమరావతి:**వేసవి నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఉక్కపోత, వేడి అంతకంతకూ పెరుగుతోంది. రైళ్లలో ప్రయాణాలు చేయాలంటేనే జనం భయప డుతున్నారు. దీనికి కారణం రైళ్లలో ప్రయా ణికుల రద్దీ. సెలవుల నేపథ్యంలో ప్రయాణాలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్య ంలో దక్షిణ మధ్య రైల్వే ఇవాళ చర్లపల్లి తిరుపతినరసాపురం స్టేషన్ల మధ్య ప్రయాణాలు చేసే వారికి శుభవార్త చెప్పింది. కొన్ని ప్రత్యేక తేదీల్లో వీరి కోసం ప్రత్యేక రైళ్లను నడుపు తోంది.తిరుపతి నుంచి నరసాపురానికి ఈ నెల 19న ఆదివారం 07131 నంబర్ తో




ప్రత్యేక రైలును నడుపుతున్నారు. అలాగే నరసాపురం-తిరుపతి మధ్య ఈ నెల 20న సోమవారం 07132 నంబర్ తో మరో ప్రత్యేక రైలును నడుపుతున్నారు. వీటితో పాటు చర్లపల్లి నుంచి నరసాపురానికి ఈ నెల 18న 07233 నంబర్ తో ఓ ప్రత్యేక రైలు నడుపుతున్నారు. అలాగే నరసాపురం-చర్లపల్లి మధ్య ఈ నెల 19న 07234 నంబర్ తో మరో ప్రత్యేక రైలు నడుపుతున్నారు.ప్రయాణికుల రద్దీ తగ్గించడానికి ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నాలుగు రైళ్లను నరసాపురం నుంచి ఈ వారాంతంలో తిరుపతి దర్శనానికి వెళ్లి, తిరిగి వచ్చే భక్తులు, అలాగే హైదరాబాద్ కు వెళ్లి తిరిగి రావాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా నడుపుతున్నారు.

# ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో మార్పులు, కొత్త రేట్లు ఇలా..

**అమరావతి:**ఆర్టీసీ ప్రయాణీకులకు బిగ్ అప్డేట్. ఛార్జీల్లో సవరణలు చేస్తూ ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. రెండు రాష్ట్రాల బస్సుల్లో ఛార్జీలు ఒకేలా ఉండేలా ఏపీఎస్ఆర్టీసీ బస్సులతో సమానంగా టీజీఎస్ఆర్టీసీ బస్ ఛార్జీలను సవరించారు.ఈ మేరకు అధికారికంగా కొత్త రేట్లను ఖరారు చేసారు. ప్రయాణీకుల నుంచి వస్తున్న ఫిర్యాదులు.. బస్సుల ఆక్యుపెన్సీ పెంచుకునే క్రమంలో భాగంగా ఆర్టీసీ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారికంగా నిర్ణయాన్ని వెల్లడించారు.ఆర్టీసీ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో తిరిగే టీజీఎస్ఆర్టీసీ బస్సు ఛార్జీలను అధికారులు సవరించారు. ప్రస్తుతం ఏపీలో సర్వీసులు అందిస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లోని ఛార్జీలు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో కంటే ఎక్కువగా ఉన్నాయి. దూరాన్ని బట్టి రూ.20 నుంచి రూ.130 వరకు అధికంగా ఉన్నాయి. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలు ఎక్కువగా ఉండటంతో వీటిని సవరించాలని




పలుమార్లు ప్రయాణికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రెండు రాష్ట్రాల బస్సుల్లో ఛార్జీలు ఒకేలా ఉండేలా ఏపీఎస్ఆర్టీసీ బస్సులతో సమానంగా టీజీఎస్ఆర్టీసీ బస్ ఛార్జీలను సవరించారు. ఈ నిర్ణయం ద్వారా ఆక్యుపెన్సీ రేషియో పెంచుకొనే విధంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకే ప్రాంతంలో తిరిగిఏపీ, తెలం గాణ బస్సుల్లో ఛార్జీలు వేర్వేర్వుగా ఉండటం, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువగా ఉండటంతో అధికారులు సవరణలకు శ్రీకారం చుట్టారు. ప్రయాణీకుల డిమాండ్ మేరకు సవరణల ంతాజాగా ఛార్జీల్లో మార్పులు చేయటంతో ప్రయా ణీకుల నుంచి ఆదరణ పెరుగుతుందని అధికారు లు అంచనా వేస్తున్నారు. అటు ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు మరో కీలక ప్రకటన చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అమలువుతున్న బస్సుల్లో వృద్దులు, దివ్యాంగులకు కేటాయించిన సీట్లను వారికే అప్పగించాలని, మహిళలు కూర్చోవద్దని అధికారులు ప్రత్యేకంగా సూచిస్తున్నారు. వారికి కేటాయించిన ప్రత్యేక సీట్లలో వారు మాత్రమే కూర్చునేలా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. కాగా, అన్ రిజర్వుడ్ బస్సుల్లో వృద్దులు, దివ్యాంగులకు ప్రత్యేకంగా రెండు సీట్లు చొప్పున రిజర్వ్ చేసి ఉంటాయి. అయితే స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అందిస్తోంది. దీని వల్ల బస్సులన్నీ రద్దీగా ఉంటున్నాయి. వృద్దులు, దివ్యాంగులకు రిజర్వ్ చేసిన సీట్లలో కూడా మహిళలే కూర్చుంటున్నారు.

# దర్శనం, టోకెన్ల జారీ, క్యూ లైన్లలో టీటీడీ కీలక మార్పులు- ఈ తేదీ నుంచి అమలు..

**తిరుమల:** తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. వేసవి వేళ భక్తుల రాక మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో, పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా టీటీడీ నిర్ణయాలు అమలు దిశగా కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీలో మార్పులు చేయనున్నారు. గతంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమలు చేసిన విధానాన్ని అనుసరించా లని టీటీడీ భావిస్తోంది. అమలు ముహూర్తం ఖరారు చేసింది.వేసవిలో రద్దీ వేళ కొత్త నిర్ణయాల అమలుకు టీటీడీ సమాయత్తం అవుతోంది. మే 1 నుంచి వేసవి రద్దీ కారణంగా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీలో మార్పులు చేయనుంది.. వేసవిలో ప్రోటోకాల్ వీఐపీలకు



మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తూ, సాధారణ భక్తులకు సర్వదర్శనం సమ యాన్ని పెంచేలా టీటీడీ యోచిస్తోంది. భక్తుల రద్దీని బట్టి క్యూలైన్లలో మార్పులు ఉంటాయి. టీటీడీ బోర్డు గత మూడేళ్ల గణాంకాలను పరిశీలించింది. మే, జూన్, జులై నెలల్లో ప్రతినెలా సుమారు 23 నుంచి 24 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటున్నట్లు గుర్తించారు. వీఐపీ దర్శనాల కోసం రోజు 2 నుంచి 3 గంటల సమయాన్ని కేటాయి ంచబడుతోంది. ఈ రెండు మూడు గంటల్లో సుమారు 3800 మంది మాత్రమే దర్శనం పొందుతున్నారు. అదే సమయాన్ని సామాన్య భక్తుల కోసం కేటాయిస్తే సుమారు 15 వేల మంది భక్తులు స్వామిని దర్శిం చుకునేందుకు అవకాశం ఉంటుంది.తిరుమలలో రద్దీ వేళ కొత్త నిర్ణయాలుకాగా.. ప్రస్తుతం సర్వదర్శనం కోసం భక్తులు 22 నుంచి 23 గంటలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీనిని మార్చేందుకు గతంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమలు చేసిన విధానాన్ని అనుసరించాలని టీటీడీ భావిస్తోంది. ఈ విధానంలో అన్ని కేటగిరీలు తాత్కాలికంగా పక్కనపెట్టి ఒకేవిధమైన అంచనా.

# రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్, పథకాలు ఇక నుంచి..

**అమరావతి:** రైతులకు బిగ్ అప్డేట్. ప్రభుత్వం రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి రైతుల కు మద్దతుగా నిలుస్తూ.. సేవలు అం దిం చేందుకు నిర్ణయించింది. అందులో భాగంగా ప్రభుత్వం -తాజా గా ఏఐఎంఎస్-2.0 యాప్ తీసుకొచ్చింది. ప్రభుత్వ పథకాల నుంచి సాగు పద్దతుల వరకు ప్రతీది ఒకేచోట తెలుసు కోవచ్చు. ఒకే క్లిక్‌తో రైతులకు ఉపయోగపడే ప్రతీ సమాచారం అందించే విధంగా ఏర్పాటు చేసింది. దీని వినియోగం పైన రైతులకు శిక్షణ ఇస్తున్నారు.ఏపీ ప్రభుత్వం రైతుల కోసం కొత్త యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ ద్వారా భవిష్యత్ సేవలను అందించనుంది. ఈ యాప్ ద్వారా రైతులు సమగ్ర సమాచారం మొత్తం ఒకేచోట తెలుసుకోవచ్చు. ప్రభుత్వ పథకాల నుంచి సాగు పద్దతుల వరకు ప్రతీది ఒకేచోట తెలుసుకోవచ్చు. ఒకే క్లిక్‌తో రైతులకు



ఉపయోగపడే ప్రతీ సమాచారం ఈజీగా యాక్సెస్ చేయవచ్చు. ఈ యాప్ గురించి వ్యవసాయ సిబ్బంది ప్రతీ రైతుకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ యాప్ అందుబాటులోకి రావటంతో ఇప్పటి వరకు రైతులు తమకు కావాల్సిన సమాచారం కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. యాప్ ద్వారానే క్షణాల్లో తెలుసుకునే వెసులు బాటు కలుగుతంది. వ్యవసాయ సేవలను రైతులకు ఆన్ లైన్ ద్వారా అందించాలనే లక్ష్యంతో ఈ యాప్ తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

రైతులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారంఈ యాప్ వినియోగం గురించి చాలామంది రైతులకు తెలియకపోవడంతో సేవలు వినియోగించు కోలేకపోతున్నారు. దీంతో రైతులందరూ యాప్ డౌన్ లోడ్ చేసుకో వాల్సిందిగా ప్రభుత్వం మొబైల్ ఫోన్లకు మెస్సేజ్‌లు పంపుతుంది. ఈ యాప్ ద్వారా ఏ సమయంలో పంటలు వేస్తే మంచిదనే సలహాలు, సూచనలు అందిస్తున్నారు. స్థానిక వ్యవసాయ అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటు లో ఉంచారు. అదే విధంగా తెగుళ్ల నివారణ, మందులకు సంబంధించిన వివరాలు పొందు పర్చారు. ఇక.. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. అదే విధంగా అకాల వరదలు, వర్షాల సమయంలో పంట నష్టాన్ని అంచనా వేసే సదుపాయం ఈ యాప్ లో కల్పించారు. రైతులు తమ సమస్యలను యాప్ ద్వారా అధికారులకు ఫిర్యాదులు చేయవచ్చని వెల్లడించారు.

# గ్రామాల్లోకి కూడా "అన్నా క్యాంటీన్లు"..

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. కేవలం రూ.5కే రుచికరమైన బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ అందించే అన్న క్యాంటీన్లను విస్తరించాలని నిర్ణయి ంచింది. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని క్యాంటీన్లను ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు ఈ నెల 15న పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం లోని ధరణికోటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త అన్న క్యాంటీన్లను ప్రార భించనున్నారు. అంతే కాకుండా ప్రజలతో కలిసి సీఎం భోజనం కూడా చేయ ంన్నారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పుర, నగరపాలక సంస్థల్లో ప్రస్తుతం 207 క్యాంటీన్లు పని చేస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా మరో 62 క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకురానున్నారు. కొత్తగా అందుబాటులోకి రానున్న వాటితో కలిపి వీటి సంఖ్య 269కి పెరగనుందని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో దశలవారీగా మరిన్ని క్యాంటీన్లను




ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈసారి అన్న క్యాంటీన్ల విస్తరణ గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించింది.ఇప్పటివరకు నగరాలు, పట్టణాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఉన్న క్యాంటీన్‌లు ఇప్పుడు మండల కేంద్రాలు, గ్రామాలకు కూడా అందు బాటులోకి వస్తాయి. తక్కువ ధరకే పౌష్టి కాహారం అందించడమే ఈ విస్తరణ ప్రధాన లక్ష్యంగా చెబుతున్నారు. గతంలో అన్న క్యాం టీన్ల ద్వారా 8.80 కోట్ల మంది లబ్ధి పొందగా.. గ్రామీణ ప్రాంతాల విస్తరణతో ఈ సంఖ్య పెరుగుతుందని

Edited, Printed, Published and Owend by kanukula ananthareddy , Printed at anusha prienters , Hyderabad-500001.
Published at h.no : 10-74 ,Sircilla - 505103, Telangana. Editor : kanukula ananthareddy, (TS 24 0026809) e-mail : netiprabhatadarshini@gmail.com. Cell : 94932 72754